ANDHRA JYOTI VIJAYAWADA, Regd No. H. 543

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122802

పంపుటి 14
సంచిక 179

విజయవాడ, డిసెంబర్ 31, 1973 సోమవారం

4 పేజీలు
16 పైసలు

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ శీర్షకణ్ణ తీర్చుతుంది.
Depot: N.H.R. Nagar, 4 Lane, GUNTUR.
రేవతి టుబాకో కంపెనీ, గొలిగూడ, హైదరాబాద్ (A.P.)

ఒంగోలునందు భారత-చైనా మిత్రమండలి ఆంధ్రప్రదేశ్ మహాసభ

6-1-74 — ఆదివారము

మహాసభ ప్రారంభం ఉదయం 9 గం॥లకు కల్యాణ మండపములో — సాయంత్రము 6 గం॥లకు బహిరంగసభ జరుగును.

ఉపన్యాసకులు:- పండిట్ సుందరలాల్, డాక్టరు బి. కె. బాసు, దేవియల్ ఎతీప్, హంసరాజ్ రహబార్, మహాకవి శ్రీశ్రీ.

పై వరలలో ప్రజలెల్లరు విరివిగా పాల్గొన ప్రార్థన ఇట్లు,
ఆహ్వాన సంఘము.

పుదుచ్చేరిలో శ్రీ ఫరూక్ మంత్రివర్గం రాజీనామా

అసెంబ్లీని రద్దుపరచవలసిందిగా గవర్నర్‌కు ముఖ్యమంత్రి సిఫారసు

శ్రీ నాగయ్య అస్తమయం

ప్రముఖ సినీనటుడు

మద్రాసు, డిసెంబర్ 30 — ప్రముఖ తెలుగు, తమిళ చలనచిత్ర నటుడు శ్రీ వి. నాగయ్య వృద్ధాప్య అస్వస్థత అనంతరం నేటి మధ్యాహ్నం ఇక్కడి తన స్వగృహంలో కన్నుమూశారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

200 కు పైగా చిత్రాలలో నటించిన శ్రీ నాగయ్య పద్మశ్రీ అవార్డు గ్రహీత.

శ్రీ నాగయ్య తొలుత స్టేజినటుడుగా తన జీవితాన్ని ప్రారంభించారు. తొలిసారిగా హెచ్. ఎం. రెడ్డిగారి "గృహలక్ష్మి"లో ఒక పాత్రధారణతో వెండితెరకు పరిచయమయారు. తరువాత వాహినీ సంస్థలో కీలక పాత్రధారిగా పంచదే మాతర, సుమంగళి, దేవత, పోతన, వేమన, స్వర్గసీమ మొదలైన చిత్రాలతో గొప్పనటుడుగా పేరు ప్రతిష్ఠలు ఆర్జించారు.

ప్రత్యేకంగా త్యాగయ్య, నాయిలు, భక్త రామదాసు మొదలైన చిత్రాలు నిర్మించారు. సుమారుగా 1938 నుండి 1948 వరకు ఒక దశాబ్దంపాటు ఆయన తెలుగు చిత్రసీమలో అగ్రనటుడుగా పేరు పొందారు. భక్తి, శాంతరస ప్రధానమైన పాత్రలలో ఆయనకు ఆయనే పోటీ అనిపించుకున్నారు.

నటుడు గా, దర్శకుడుగా, నిర్మాతగానేగాక, సంగీత దర్శకుడుగా, మంచి గాయకుడుగా కూడా ఆయన తెలుగు సినిమారంగం విశిష్ట సేవ జరిపారు.

నేడో, రేపో రాష్ట్రపతిపాలన

పుదుచ్చేరి డిసెంబర్ 30 — ఇద్దరు మంత్రులు, ఒక పార్టీ లెజిస్లేటర్ గత శుక్రవారంనాడు అన్నా డి. ఎం. కె. పై పుకు ప్లేటు ఫిరాయించిన ఫలితంగా పుదుచ్చేరిలో శ్రీ ఫరూక్ మారికార్ నాయకత్వానవున్న మంత్రివర్గం నేడు రాజీనామా ఇచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ మారికార్ ఈరోజు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఛెడ్డీలాల్‌ను కలుసుకుని 30 మంది సభ్యులుగల రాష్ట్ర శాసనసభను రద్దు చేయవలసిందిగా సిఫారసుచేశారు. రాష్ట్రపతి ఉత్తరువులకోసం ఎదురు చూస్తున్నారు.

పుదుచ్చేరిలో ఒకటి, రెండు రోజులలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టవచ్చునని అనుకుంటున్నారు.

ఇదుచ్చేరిలో జనరల్ ఎన్నికలు రెండు నెలలు మాత్రమే వున్న సమయంలో మంత్రివర్గం రాజీనామా ఇవ్వడం జరిగింది.

మొత్తం నలుగురు మంత్రులలో ఇద్దరు రాజీనామా ఇవ్వడంతో ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వం సాగిస్తున్నవారు ఇద్దరే ఇద్దరు మంత్రులు

తన ఏకైక మంత్రివర్గ సహచరుడైన విద్యామంత్రి శ్రీ ఆరుముగంతో కలిసి శ్రీ మారికార్ లెఫ్టినెంట్ గవర్నర్‌ని కలుసుకుని, మంత్రివర్గం రాజీనామాను అందచేశారు.

అంతకుముందు డి. ఎం. కె లెజిస్లేటర్ పార్టీ శ్రీ మారికార్ అధ్యక్షతనసమావేశమై పార్టీ సభ్యుల పేటు ఫిరాయింపువల్ల ఏర్పడిన రాజకీయ పరిస్థితిని సమీక్షించింది.

తాను కొనసాగించి వుంటేవాడినని. కాని అది కారంలో యింకా కొనసాగినందున ఇంతవరకు తాను కాపాడుతూ వచ్చిన ప్రాంతం రాజకీయ జీవితం ప్రతిష్ఠ దెబ్బతినిపోగలదని, అందువల్లనే రాజీనామా యిచ్చానని ఆయన తన రాజీనామా పత్రంలో తెలిపారు.

నాలుగేండ్ల 10 మాసాల పాలనలో పుదుచ్చేరి ప్రభుత్వం సాధించిన విజయాలను శ్రీ ఫరూక్ వివరించారు.

మరొక పక్ష పేరీ ప్రత్యామ్నాయపు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగల శక్తిగలది కానందున అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా కోరనని ఆయన పేర్కొన్నారు.

నూతన పరిణామాల గురించి లెఫ్టినెంట్ గవర్నర్ ఒకటి రెండు రోజులలోనే రాష్ట్రపతికి నివేదించనున్నారు.

తన అధ్యక్షతన జరిగిన డి. ఎం. కె శాసనసభ్య సమావేశం ఇద్దరు మంత్రులు, పార్టీ లెజిస్లేటర్ పేటు ఫిరాయింపు అనంతరం పరిస్థితి గురించి చర్చించింది.

రాజీనామా చేసిన మంత్రివర్గం చరిత్ర

నేడు రాజీనామాచేసిన పుదుచ్చేరి మంత్రివర్గం కేంద్ర పాలిత ప్రాంతమైన ఈ ప్రాంతంలో దాదాపు పూర్తికాలం (అయిదు సంవత్సరాలు) అధికారంలోవున్న విశిష్టతను సంపాదించారు.

నేడు మంత్రివర్గం రాజీనామాను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అందచేసిన శ్రీ ఫరూక్ మారికార్ ఒకప్పుడు ఫ్రెంచ్ పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి మూడవ ముఖ్యమంత్రి. ఈయన 1967 ఏప్రిల్ తొమ్మిదవ తేదీన మొదట సారి ముఖ్యమంత్రి అయారు. అప్పుడు ఆయన కాంగ్రెసు పార్టీలో వున్నారు. అయితే, కాంగ్రెసు నాయకులతో విభేదాల ఫలితంగా ఆయన 1968 మార్చి ఆరవ తేదీన కాంగ్రెసు నుండి వైదొలగడం జరిగింది. తరువాత డి. ఎమ్. కె లో చేరారు.

1969 లో రెండవ జనరల్ ఎన్నికలైన తరువాత 1969 మార్చి 17 వ తేదీన ముఖ్యమంత్రిగా నియమితులయారు. ఆనాటి ఎన్నికలలో డి. ఎం. కె., దాని మిత్ర పార్టీ కమ్యూనిస్టుపార్టీ కలిసి 30 స్థానాలుగల అసెంబ్లీలో 18 స్థానాలు సంపాదించింది. మొదట మంత్రివర్గంలో కమ్యూనిస్టు శ్రీ వి. సుబ్బయ్యను చేర్చుకొన్నారు.

డి ఎమ్. కె లో విభేదాల తరువాత 1973 మార్చిలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంలో సంబంధాలను త్రెంచుకున్నది. శ్రీ సుబ్బయ్య రాజీనామా చేశారు. ముగురు సభ్యులుగల కమ్యూనిస్టువర్గం మంత్రివర్గానికి మద్దతు ఉపసంహరించుకున్నది.

శ్రీ ఫరూక్ ఈ సంక్షోభానికి ఎలాగో తట్టుకొనగలిగారు. స్పీకర్‌తోసహా 16మంది సభ్యుల బలంతో ఆయన పరిపాలన కొనసాగించారు. అయితే, మొన్న శుక్రవారంనాడు ఇరువురు మంత్రులు, ఒక ఎం. ఎల్. ఏ. ప్రభుత్వ పార్టీని వదలి అన్నా డి. ఎమ్. కె. లో చేరడంతో డి. ఎమ్ కె బలం 13 కు పడిపోయింది.

1969 లో మొదటి జనరల్ ఎన్నికల తరువాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులవల్ల పూర్తికాలం అధికారం కొనసాగించలేకపోయింది. 1967లో అధికార పార్టీనుంచి ఫిరాయింపులవల్ల ప్రభుత్వం మారింది. యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ అధికారంలోనికి వచ్చింది.

పార్టీ ఫిరాయింపులు 1968 సెప్టెంబర్ వరకు కొనసాగినవి. ఫలితంగా ఆ ఏడు సెప్టెంబర్ 18 వ తేదీ అసెంబ్లీని రద్దు చేశారు. అరు నెలలు రాష్ట్రపతి పాలనను ఏర్పాటుచేశారు.

(మిగతా 2వ పేజీలో)



త్వరలో సిద్ధం కానున్న విజయవాడ రేడియో స్టేషన్ భవనాల నమూనా

రాష్ట్రంలో పూర్తికాని ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం సహాయం

ప్రధాని ఇందిరా గాంధి, శ్రీ ధార్‌లతో ఆర్థిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 30 — ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్‌లను కలుసుకొని రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గురించి వివరించారు.

అసంపూర్తిగావున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కేంద్రం తగు సహాయం చేయాలని వారిని శ్రీ రామచంద్రారెడ్డి కోరినట్లు తెలుస్తున్నది

కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్‌తో రాష్ట్ర ఆర్థిక అవసరాల గురించి శ్రీ రామచంద్రారెడ్డి చర్చలు జరిపారు.

ఆ తర్వాత ఆయన ఇటీవల గాయపడిన రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను పరామర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో కలసి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కలుసుకొన్నారు.

ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటు గురించి వారు చర్చలు జరిపారు.

బందిపోట్లచే ఇద్దరు యువతుల అపహరణ

ఫరూకాబాద్ జిల్లాలో వారం రోజులలో 15 మంది హత్య

పతేపూర్, డిసెంబర్ 30—గత గురువారంరాత్రి ఒక స్త్రీ, ఎనిమిదేళ్ళ బాలిక సహా ఎనిమిది మందిని దారుణంగా హత్యచేసిన నాతు, చున్ను అనే పేరుమోసిన బందిపోట్లు ఆదేరోజు రాత్రి ఆహా నాబేగం, బుధాన్ అనే ఇద్దరు యువకులను ఎత్తుకుపోయినట్లు తెలుస్తున్నది.

ఈ ఇద్దరు యువతులు అల్లాహుద్దీన్ పూర్, రసిక్ పూర్ గ్రామాలకు చెందినవారు

ఇంతవరకు అపహరించబడిన యువతులు తాను పోలీసులు బయటపెట్టలేక పోయారు

కడచిన వారంరోజులలో ఈ ఇద్దరు బందిపోట్లు ఫరూకాబాద్ జిల్లాలో 15 మందిని చంపివేశారు.

మహిళా సంక్షేమశాఖ మంత్రి ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్‌లోని స్టేట్‌హోం, చిల్డ్రన్ హోంలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 30 — రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎం లక్ష్మీదేవి నేడు అమీర్‌పేటలోని స్టేట్‌హోం, మసాబ్ టాంక్ ప్రాంతంలోని చిల్డ్రన్స్ హోంలను ఆకస్మికంగా తనిఖీచేశారు.

అక్కడవుండే పిల్లల వివరాలను పరిశీలించారు. వారివల్ల నిర్వాహకులు అనుసరిస్తున్న వైఖరికి సంతృప్తిచెందారు. స్టేట్ హోం విషయంలో సక్రమంగా తనిఖీ జరపవలసిందిగా సూపరింటెండెంట్‌ను ఆదేశించారు

స్టోర్స్ రూంలోని వస్తువులు చిందరవందరగా వున్నందున వాటిని సరైన పద్ధతిలో అమర్చవలసిందిగా ఆమె ఆదేశించారు. స్వయం ఉపాధి పొందడానికి అర్థతలు సంపాదించుకోవలసిందిగా ఆమె బోర్డర్లకు విజ్ఞప్తి చేశారు.

మసాబ్ టాంక్ పట్టణాల బాలలగృహంలో ఆహార ఏర్పాట్లు పంటకాలను మంత్రి తనిఖీచేశారు.

అలెండీ సోదరి అరెస్టు

కాంటియాగో, డిసెంబరు 30— కీర్తి శేషులు ప్రెసిడెంట్ సాల్వడార్ అలెండీ సోదరిని ఒన్న ఇక్కడ అరెస్టు చేసినట్టు లభిజ్ఞ వర్గాలవారు తెలియచేశారు.

అయితే ఆమెను, ఆమె కుమార్తెను కొంత విచారణ అనంతరం, విడుదలచేసినట్టు చిలియన్ వార్తాసంస్థ ఆర్సె తెలియచేసింది.

నాలుగు పెట్రోలు టాంకర్లకు నిప్పు

బొంబాయి వద్ద సంఘటన

బొంబాయి, డిసెంబర్ 30— ఇక్కడికి 32 కిలోమీటర్ల దూరంలోని లోణావద్ద ఒక గుడ్సు రైలుకు చెందిన నాలుగు పెట్రోలు టాంకర్లకు నిప్పు అంటుకున్నది.

సంటలు ఆర్పే సమయంలో ఒక ఫైర్ మన్‌కు గాయాలు అయ్యాయి అతడిని ఆసుపత్రిలో చేర్చారు.

పూనా—బొంబాయి లైనుమీద రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది

అగ్ని ప్రమాదానికి కారణం తెలియలేదు

టాంజానియా ఆర్థిక మంత్రి భారత్ పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 30 — టాంజానియా ఆర్థిక మంత్రి డాక్టర్ డబ్ల్యు. కె. బగులా ఈ నెల 30 నుంచి 15 రోజుల పాటు భారత్‌లో పర్యటన జరుపుతున్నారు.

న్యూజిలాండ్ ప్రధాని నార్మన్ కిర్క్ ఈ నెల 29 న అఖిల భారత వైద్యశాస్త్ర పరిశోధన సంస్థ సందర్శించారు

యు.పి. ఎన్నికలలో ఫ్రంట్ తరఫున 400 మంది అభ్యర్థులు: శ్రీ చరణ్‌సింగ్ ప్రకటన

లక్నో, డిసెంబర్ 30— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికలలో భారతీయక్రాంతిదళ్, సంయుక్త సోషలిస్టుపార్టీ, ముస్లింమజ్లిస్‌లతోకూడిన "త్రివక్ష ఐక్య సంఘటన" తన తరఫున 400—415 మంది అభ్యర్థులను పోటీకి నిలబెట్టవున్నదని బి. కె. డి. చైర్మన్ శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ చెప్పారు.

ఈ మూడు పక్షాలు వేర్వేరుగా తమతమ అభ్యర్థులను ఎన్నికచేసుకున్నప్పటికీ, వారందరూ ఎన్నికలలో ఒకే గుర్తుపైన, ఒక్క జెండా క్రింద ఒక్క ఎన్నికల కార్యాలయంతో పని చేయగలరని శ్రీ సింగ్ చెప్పారు.

అయితే మూడు పక్షాలకు ఏదామాషాన సీట్ల కేటాయింపు జరగగలదో ఆయన చెప్పలేదు.

ఢిల్లీ యూనివర్శిటీకి పోర్డు సంస్థ యిచ్చిన 7.25 000 డాలర్లను కేంద్రం ఆమోదించింది.

ముఖ్య మంత్రులతో ప్లానింగ్ కమిషన్ చర్చలు

రేపే ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30— అయిదవ ప్రణాళికలో మొదటి సంవత్సరమైన 1974—75 రాష్ట్రం వార్షిక ప్రణాళికలపై ముఖ్యమంత్రులతో చర్చలు ప్లానింగ్ కమిషన్ జనవరి ఒకటవ తేదీన ప్రారంభిస్తారు.

మొదటి వారంలో తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రణాళికల గురించి చర్చిస్తారు.

మూఢ విశ్వాసాల నిర్మూలనకు మార్గం

ప్రజాస్వామ్యబద్ధమైన ఆర్థిక ప్రణాళిక ఒక్కటేనని ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 30— దేశాన్ని పాత సంప్రదాయాల నుంచి, మూఢవిశ్వాసాల నుంచి విముక్తంచేయడానికి ప్రజాస్వామిక ఆర్థిక ప్రణాళిక విధానం ఒక్కటే మార్గమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

"హరియానా రెవ్యూ శాఖా సంచికలో ఒక వ్యాసం వ్రాస్తూ, ద్రవ్యోల్బణ స్థితి వల్ల ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుసునని ఆమె ఒప్పుకున్నారు.

సమ్మెలు, పని నిలిపివేతవంటి సమస్యల గురించి ప్రస్తావించి, ప్రస్తుత సమస్యల నుంచి సులభంగా తప్పించుకొనడానికి ప్రభుత్వ ప్రయత్నించడం ఎంత పొరపాటో, అభివృద్ధికి వంటంటించిన ప్రధాన సమస్యలనుంచి తప్పించుకొనాలని ఇతర సంస్థలు చూడడం అంత తప్పేనని ఆమె అన్నారు.

పేదరికం నిర్మూలనకు, సామ్యవాదం సాధించడానికి, దేశాన్ని మూఢ నమ్మకాల నుంచి విముక్తిచేయడానికి, రాజ్యాంగంలో రూపొందించిన లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రజాస్వామ్యబద్ధమైన ప్రణాళికా విధానం ఒక్కటే సరైన మార్గమని ఆమె అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలపట్ల ప్రత్యేక శ్రద్ధ

పెట్రోలియం ఎగుమతిచేసే దేశాలు చూపగలవని శ్రీ ఖేన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 30— పెట్రోలు సంక్షోభంవల్ల దెబ్బతినే అభివృద్ధి చెందుతున్న దేశాలపట్ల పెట్రోలు ఎగుమతిచేసే దేశాలు ప్రత్యేకశ్రద్ధ చూపగలవని పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అబ్దుల్ రహ్మాన్ లామిన్ ఖేన్ నేడిక్కడ చెప్పారు.

డాక్టర్ ఖేన్ మన దేశంలో బదురోజుల పర్యటనకుగాను నేడిక్కడికి వచ్చారు.

ఢిల్లీ విమానాశ్రయంలో ఎతిహదవారితో మాట్లాడుతూ, పెట్రోలు సంక్షోభం కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏర్పడిన సమస్యల విషయమై "ప్రత్యేక శ్రద్ధ" చూపవలసిన బాధ్యత తమపై వున్నదని పెట్రోలియం ఎగుమతి దేశాలు భావించినట్లు శ్రీ ఖేన్ వివరించారు.

ఈ విషయమై అభివృద్ధి చెందిన దేశాలు పడుతున్న ఇబ్బందులకు తమ సంస్థ ఎంతో వ్యథ చెందుతున్నదని ఆయన చెబుతూ, దీనికి పరిష్కారమార్గాలు కనుగొనేందుకు ఆతురతతో వున్నామని తెలియజేశారు. ఈ దేశాలతో చర్చలు జరుగుతున్నట్టు ఆయన చెప్పారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయం చేసేందుకు తమ సంస్థ తరఫున బ్యాంకు ఏర్పాటు చేసి దాని ద్వారా పేద్ద దేశాలకు పెట్రోలు ద్వారా లభించిన మిగులు నిధులను వినియోగింపడం. పెట్రోలియం కొనుగోలుకు సరళమైన షరతులతో కూడిన ఋణాలు యివ్వడం ప్రస్తుతం పరిశీలనలో వున్నట్టు ఆయన కొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

తాము భారత నాయకులతో చర్చలకు ఆసక్తితో వున్నామని శ్రీ ఖేన్ చెప్పారు.

శ్రీ ఖేన్‌కు విమానాశ్రయంలో పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి. కె. దారువా, సహాయ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్, అధికారులు స్వాగతం చెప్పారు.

రంజీట్రోఫీ:

414 పరుగులకు కర్ణాటక డిక్లేర్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 30— ఆంధ్ర—కర్ణాటక రంజీ పోటీలో ఆట రెండవ రోజు మధ్యాహ్నం 2-15 నిమిషాలకు కర్ణాటక తొమ్మిది వికెట్లకు 414 పరుగులుచేసి డిక్లేర్ చేసింది

రంజీట్రోఫీ పోటీలో ప్రథమంగా సుధాకరరావు సెంచరీ 14వెండరీల సహాయంతో 187 నిమిషాలలో సాధించాడు

సుధాకర్, విశ్వనాథ్, పటేల్ బ్యాటింగ్ ప్రతిభను గుంటూరు క్రికెట్ క్రీడాభిమానులు తిలకించారు.

కర్ణాటక 414 పరుగులను 363 నిమిషాలలో సాధించడం వారి బ్యాటింగ్ ప్రతిభను తెలియజేస్తోంది

ఆంధ్ర ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవాలంటే 288 పరుగులు చేయవలసి వుంది ఆంధ్ర బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్‌లలో అభివృద్ధి చెందవలసివున్నది. మేటి ఆటగాండ్ర కొరకు ఇకనైనా కృషి చేయాలని ఇక్కడి అభిమానులు ఆశిస్తున్నారు.

స్కోరు వివరాలు: డి. పి. పటేల్ బౌల్డ్ ఆర్. వి. వి. కె ప్రసాద్ 56 సుధాకర్ రావు నాటౌట్ 100. ఎస్ ఎం. హెచ్. కిర్మనీ. కాట్ కె సి. ఆర్. మూర్తి బౌల్డ్ ఆర్. వి. వి. కె. ప్రసాద్ 3 జె. వి. జయప్రకాశ్ కాట్ ఆర్. వి. వి. కె ప్రసాద్ బౌల్డు. హెచ్. రామప్రసాద్ 19, వి. విజయకృష్ణ హిట్ వికెట్ బౌలు హెచ్. రామప్రసాద్ 12: కె. లక్ష్మణ్ స్టంప్‌డ్ పాత్రుడు బౌలు మెహర్ బాబా 20: ఇ. ఎ. ఎస్. ప్రసన్న బౌలు మెహర్ బాబా 15: చంద్రశేఖరి నాటౌట్ 6; ఎక్స్‌ట్రాలు 22; మొత్తం 414—9 వికెట్లకు.

వికెట్ల పతనం: 4-239; 5-243; 6-270; 7-302; 8-353; 9-391

బౌలింగ్ వివరాలు: ఆర్. వి. వి. కె. ప్రసాద్: 11-1-49-2: పద్మ: 14-2-44-1: హెచ్. రామప్రసాద్: 21-1-2-87-3: మెహర్ బాబా: 24-2-117-3: ఎం. ప్రభాకరరాజు: 14-3-51-1: జానీ కుసక్: 10-2-29-0; వి. జె. కె రాజు: 5-1-15-0.

రామగుండం, తల్చేరు ఎరువుల కర్మాగారాలు

1975 సంవత్సరాంతానికి ఉత్పత్తి ప్రారంభం: సంస్థ అధ్యక్షుడు శ్రీ శర్మ వెల్లడి

భువనేశ్వర్, డిసెంబరు 30—118 కోట్ల రూపాయల పెట్టుబడితో తల్చేరులో నిర్మిస్తున్న ఎరువుల కర్మాగారం 1975 సంవత్సరాంతానికి ఉత్పత్తి ప్రారంభిస్తుందని భారత ఎరువుల సంస్థ అధ్యక్షుడు శ్రీ కె సి శర్మ నిన్న ఇక్కడి చెప్పారు. బొగ్గు ఆధారంగా నిర్మించబడుతున్న ఈ కర్మాగారం ప్రపంచంలోకల్లా పెద్దది అని ఆయన అన్నారు.

సిమెంటు, ఉక్కువంటి వస్తువులకొరత వున్నప్పటికి, దీనివల్ల నిర్మాణ కార్యక్రమానికి అంతరాయం వుండబోదని శ్రీ శర్మ వివరించారు.

ఈ ఫ్యాక్టరీకి 34 కోట్ల రూపాయల విదేశీ మారకం అవసరం అవుతుందని. పాలుపరి ఫ్యాక్టరీలో మూడు లక్షల టన్నుల అమ్మోనియా, ఐదు లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుందని ఆయన వెల్లడించారు.

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ విషయం ప్రస్తావించి, ఆ ఫ్యాక్టరీ ఎని కూడా దీనితో పోటీగా చేపట్టినందున అక్కడ కూడా ఉత్పత్తి 1975 అంతానికి ప్రారంభంకాగలదని శ్రీ శర్మ పేర్కొన్నారు

అయితే కోరాఫ్యాక్టరీ ఒక సంవత్సరం పాటు ఆలస్యం కాగలదని ఆయన స్పష్టం చేశారు

నేడే ప్రధాని పత్రికాగోష్ఠి

హైదరాబాద్ రేడియోనుంచిరిలే

హైదరాబాద్, డిసెంబరు 30—ప్రధాని పత్రికాగోష్ఠి విశేషాలను ఈ నెల 31 వ తేదీ రాత్రి 9-30 గంటలకు హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంనుంచి రిలే చేస్తారు.

ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు ఎమంచి కూడా వినవచ్చు.

ANDHRA JYOTI
ANNOUNCEMENT

Due to the phenomenal increase in the price of newsprint and steep rise in the prices of other raw materials and essential services, besides the 30% cut imposed by the Government of India on newsprint allocation to the newspapers and increase the selling price and advertisement rates.

The selling price of "ANDHRA JYOTI" Daily and "ANDHRA JYOTI SACHITRA VARA PATRIKA" will be increased to 18 paise and 60 paise respectively with effect from 1-1-1974.

As per the agreement reached between the I. E. N. S. and the Indian Society of Advertisers, we are imposing 20% surcharge on all the advertisements publised in our Daily and Weekly with effect from 1-1-1974. This surcharge is equally applicable to the running contract from the said date.

REVISED ADVERTISEMENT TARIFF FROM 1-1-1974 INCLUDING SURCHARGE :

1. ANDHRA JYOTI, Daily
Contract rate Rs. 5-60 per col. cm.
(250 cms. & above in 12 months)
Casual rate : Rs. 7-25 per col. cm.

2. ANDHRA JYOTI SACHITRA VARA PATRIKA
Contract rate Rs. 5-30 per col. cm.
(250 cms. & above in 12 months)
Casual rate : Rs. 6-60 per col. cm.

BUSINESS MANAGER.

1973 డిసెంబర్ 31 సోమవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
పుష్య శుద్ధ సప్తమి
సప్తమి: తె॥ 6-29
పూర్వాభాద్ర: సా॥ 4-55
వర్జ్యం: రా॥ 2-49 నుంచి 4.28 వరకు

1974 జనవరి 1 మంగళవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
పుష్య శుద్ధ అష్టమి
అష్టమి: తె॥ 6-26
ఉత్తరాభాద్ర: సా॥ 5-41
వర్జ్యం: తె॥ 5-48 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

స్వయం నిర్ణయాలపైనే ఆసియా దేశాల భద్రత

న్యూజిలెండ్ ప్రధాని నార్మన్ కర్క్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 29— ఆసియా భవిష్యత్తు ఆ ప్రాంతం దేశాలపైనే ఆధారపడివున్నట్టు తమ దేశం భావిస్తున్నదని న్యూజిలెండ్ ప్రధాని నార్మన్ కర్క్ నేడు ప్రకటించారు.

ఆయన ఇక్కడ ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ద్విపక్షస్థాయి ఒప్పందాల ద్వారా ఆసియా దేశాలను సంఘటితం చేయడానికి తమ దేశం ప్రయత్నిస్తున్నదని ఆయన తెలియజేశారు.

ఆసియా సమష్టి భద్రతకు పోవిమెట్ నాయకుడు బ్రెజ్నేవ్ సూచించిన పథకంపై ఒక విలేకరి ప్రస్తావించగా న్యూజిలెండ్ ప్రధాని అలా అన్నారు.

ఆసియా దేశాలను సంఘటితం చేసే లక్ష్యంతో తమ దేశం కృషి చేస్తున్నా తమ భవిష్యత్తు తమ నిర్ణయాలపైనే ఆధారపడి వుండేటట్టు చేయడానికి పరస్పర సహకారం ప్రాతిపదికపై ఆసియా దేశాలను తమదేశం ప్రోత్సహిస్తున్నదని నార్మన్ కర్క్ పేర్కొన్నారు.

మూడు రోజుల చర్చలు

భారత, న్యూజిలెండ్ దేశాల దిగుమతి అవసరాలు పరస్పరం తీర్చుకొనడం ఎంత వరకు సాధ్యమో పరిశీలించడానికి మూడు రోజుల నుంచి భారతదేశ నాయకులతో జరిగిన చర్చలలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చిందని ఆయన అన్నారు.

చర్చల అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యూజిలెండ్ కామన్ వెల్త్ దేశాల నుంచి దిగుమతి చేసుకొనడం కంటె ఇండియా దిగుమతులకే ప్రాధాన్యమివ్వగలమని హామీ ఇచ్చినట్టు కర్క్ తెలియజేశారు.

విటమిన్ బి 6 ఉత్పత్తి విధానం

పూనా లేబొరేటరీ విజయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30— విటమిన్ బి-6 తయారుచేయడానికి పూనాలోని జాతీయరసాయనిక లేబొరేటరీ ఒకవిధానాన్ని రూపొందించిందని శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి ప్రకటనవల్ల తెలుస్తున్నది. ఏటా 64 లక్షల రూపాయలు విలువగల విటమిన్ బి 6 కు దేశంలో గిరాకీ వున్నదని అయితే ఇది ఇప్పటి వరకు దేశంలో ఉత్పత్తికావడం లేదని ఈ ప్రకటనలో వివరించారు.

ఈ పద్ధతిని పరిశ్రమల వినియోగానికి ఇవ్వడానికి ఈ లేబొరేటరీ వారు సంసిద్ధత తెలిపారు.

హైదరాబాద్ - హౌరా ఎక్స్‌ప్రెస్

2-డైర్‌కు బదులు 3-డైర్ స్లీపర్‌కోచ్‌ల ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 30— వచ్చే జనవరి 10 నుంచి హైదరాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్-బాలేశ్వర మధ్య 2-డైర్ మూడవ తరగతి స్లీపర్‌కోచ్‌ల సానంలో 3-డైర్ మూడవ తరగతి స్లీపర్ కోచ్‌లను ప్రవేశపెట్టాలని దక్షిణ మధ్య రైల్వే నిశ్చయించింది.

కాకినాడ-రేణిగుంట మధ్య కూడా ఇదే విధమైన మార్పు జనవరి 10 నుంచి చేయనున్నట్టు ఒక ప్రత్యేక ప్రకటనలో తెలియజేశారు.

వారంలో నాలుగు రోజులు హైదరాబాద్, న్యూఢిల్లీల మధ్య నడుపుతున్న అదనపు 2-డైర్ స్లీపర్ కోచ్‌ను కూడా జనవరి 15 నుంచి 3-డైర్‌గా మార్చనున్నట్టు ప్రకటించారు

తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు 3-డైర్ మూడవ తరగతి స్లీపర్ కోచ్‌ను అదనంగా తగిలిస్తారు.

సంగ్రహ వార్తలు

ధారియా ఘెరావ్‌కు యత్నం: పూనా మేయర్ నిర్బంధం

పూనా, డిసెంబర్ 29— కేంద్ర ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియాను నేడిక్కడ ఘెరావ్ చేయడానికి యత్నించినపుడు పోలీసులు పూనా మేయర్‌ను, మరి 129 మందిని నిర్బంధంలో కి తీసుకున్నారు

శ్రీ జి. చంద్రశేఖరం

హైదరాబాద్, డిసెంబర్ 29— సహకార సంస్థల మాజీ రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకార గృహ నిర్మాణ సమాఖ్య చైర్మన్‌గా నియమించింది. ఆయన నేటి ఉదయం కొత్త పదవీ బాధ్యతలు స్వీకరించారు

బొంబాయిలో టాక్సీల నిలిపివేత

బొంబాయి, డిసెంబర్ 29— అధిక ధరలకు వ్యతిరేకంగా వామపక్ష కార్మిక సంఘాలు జనవరి రెండవ తేదీన "మహారాష్ట్ర బంద్" తలపెట్టినందువల్ల ఆరోజున 20 వేల పైచిలుకువున్న టాక్సీలు రోడ్లపై తిరగడం మానివేస్తాయని టాక్సీల సంఘం నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

చెక్కులు ఫోర్జరీ చేసే ముఠాకు కఠిన శిక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 29— బ్యాంకి చెక్కులను ఫోర్జరీచేసే అంతర్రాష్ట్ర ముఠాతో సంబంధం కలిగివున్న అల్లాబక్స్, డి. డి. ఎక్సేల్ అనేవారికి సిటీసివిల్‌కోర్టు ఫస్ట్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి నాలుగు సంవత్సరాల కఠినశిక్ష విధించారు

ఈ నేరంతో సంబంధం కలిగి వున్న జూబిలీ పోస్టు ఆఫీసుఉద్యోగి అబ్దుల్ కాదిర్ సిద్దిక్ అనేవ్యక్తికి కూడా రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు.

బొంబాయికి చెందిన అల్లాబక్స్ నాయకత్వంలోని ఈ ముఠాను 1971 నవంబర్‌లో అరెస్టు చేశారు. ఈ ముఠా దాదాపు ఎడెనిమిది లక్షల రూపాయల విలువ కలిగిన చెక్కులను ఫోర్జరీచేసి డబ్బు సంగ్రహించింది.

"సరిహద్దు సమస్యపై ఆందోళనకు దిగవద్దు"

రెండు రాష్ట్రాల ప్రజలకు మహారాష్ట్ర, కర్నాటక ముఖ్యమంత్రుల విజ్ఞాపన

న్యూఢిల్లీ, డిసెంబరు 29— సరిహద్దు వివాదం పరిష్కారానికి ఆందోళనతోకూడిన విధానాలకు దిగవలదని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాన మంత్రితో సంప్రతింపులు జరిపిన అనంతరం వారిరువురు అలా ప్రకటన చేశారు.

మహారాష్ట్రలో వున్న కన్నడిగులు, కర్ణాటకలో వున్న మహారాష్ట్రులు భద్రంగా వుండేటట్టు చూడడం విధి అని ప్రజలకు వారు స్పష్టం చేశారు.

చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 29— తమ రాష్ట్రాల మధ్యగల సరిహద్దువివాదాన్ని పరిష్కరించుకొనడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీదేవరాజ్ అర్స్ నేడిక్కడ కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తో సంప్రతింపులు ప్రారంభించారు.

ఉదయం ప్రారంభం కావలసిన చర్చలు సాయంత్రం 5-30 కి ప్రారంభమైనాయి. వాతావరణం తిన్నగా లేనందువల్ల కర్ణాటక ముఖ్యమంత్రి బొంబాయిలో చిక్కుపడిపోవడంతో చర్చలు ఆలస్యమైనాయి.

తరువాత ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రధాని ఇందిరను కలుసుకొన్నారు. అనంతరం శ్రీ దీక్షిత్ విలేకరులతో మాట్లాడుతూ మరి కొన్ని సమావేశాలు జరిగే అవకాశం కలదని అన్నారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు వాతావరణాన్ని చెడగొట్టినాయని వివరించారు.

సంతృప్తికరమైన పరిష్కారంకోసం పరిస్థితిని మెరుగుపర్చాలని వారు కోరుతున్నట్టు శ్రీ దీక్షిత్ వివరించారు.

నేటి చర్చల ఫలితంగా పరిష్కారమయేటట్టు కన్పిస్తున్నదా అని అడుగగా శ్రీదీక్షిత్ ఇలా అన్నారు.

"పరిష్కార మార్గం కన్పించకపోనూ లేదు. కన్పించనూ లేదు. అందుకు ప్రయత్నిస్తున్నాము."

ఇద్దరు ముఖ్యమంత్రులు తరువాత ఒక ప్రకటన చేస్తూ ముందు తమ మధ్య కేంద్ర నాయకులతోను సంప్రతింపులు జరుగగలవని అన్నారు.

"భాషాదురభిమానానికి స్వస్తి చెప్పండి"

హైదరాబాద్ సభలో మంత్రి శ్రీ రాజారాం విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 30— దేశంలోని భాషల అభివృద్ధికి అవరోధం కలిగిస్తున్న భాషాదురభిమానానికి స్వస్తి చెప్పవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విద్యుత్శక్తి సంస్థ ఉర్దూ అసోసియేషన్‌కు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ ఉర్దూ రచయితలు అన్య భాషలకు చెందిన పదాలను ఉపయోగించడానికి బదులు ఎక్కువ ప్రాచుర్యం గల సాధారణ పదాలను వుపయోగించడానికి ప్రయత్నించాలని సూచించారు.

భాషాదురభిమానం, ఆ భాషకు సేవ చేయడానికి బదులు హాని కల్గిస్తుందని ఆయన హెచ్చరించారు.

అమెరికాలో పెట్రోలుకు రేషన్

వాషింగ్టన్, డిసెంబరు 29— మొత్తం దేశానికి వర్తించే పెట్రోలియం కోటా నిబంధనలను ప్రకటించి అమెరికా ఇంధన వ్యవహారాలశాఖ మంత్రి విలియమ్ సైమన్ పెట్రోలియం పొదుపు పథకం పూర్తి రేషనింగ్‌కు శ్రీకారం గైకొన్నారు.

గురువారంనాడు పెట్రోలు నియంత్రణకు కొన్ని నిబంధనలను ప్రకటించారు మిగిలిన నిబంధనలను జనవరి 11 వ తేదీ గడువు విధించారు.

పోలీస్ రాయబారి కిసింజర్, ఆ యన కుటుంబం కేరళ పర్యటన ముగించుకొని ఢిల్లీ వెళ్ళారు.

సీళ్ళువేసిన గోడౌన్లలో అంతర్ధానమైన ఆహార ధాన్యాలు

వనాజీ, డిసెంబర్ 29— అక్రమంగా నిల్వచేసిన ఆహార ధాన్యాలను విభా విభాగం అధికారులు పట్టుకుంటున్న వార్తలు అసంఖ్యాకంగా వెలువడుతుండగా. అవిధంగా అధికారులు స్వాధీనం చేసుకున్న ఆహారధాన్యాలు సీళ్ళు వేసిన గోడౌన్ల నుంచి మాయమైపోయిన సంఘటన మార్మాగోవా నిటీలో జరిగింది

దాదాపు 40 వేల రూపాయల విలువచేసే ఆహారధాన్యాల బస్తాలు ఆ గోడౌన్లలో వరి ఊక మాత్రమే కనిపించింది. రాత్రింబవళ్ళు పోలీసు నిఘా వున్నాకూడా ఈ విధంగా జరగడం మరింత విస్మయకరంగావుంది.

పోలీసుల సహకారం లేకుండా ఇటువంటిది జరగడానికి అవకాశం లేదని "ఈ ఆహారధాన్యాల అంతర్ధానం"పై దర్యాప్తు జరపాలని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎ. ఎన్. నాయక్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి టెలిగ్రాములు పంపారు

ఇండియాకు కడగండ్లు మిగిల్చిపోయిన 1973

కడచిన ఏడాది అన్ని విధాల నష్టదాయకమైనదని సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 30— నడుమనుంచి విరగకొడుతున్న ధరలు, తీవ్రమైన ఆహారం కొరత, నిత్యావసర వస్తువుల కటకట, ఉధృతమవుతున్న ద్రవ్యోల్బణ స్థితి, రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక స్తబ్ధతల మధ్య 1973 వ సంవత్సరం, ఇండియాకు కలనిరాని కాలంగా అంతమవుతున్నది.

ఆర్థిక వ్యవస్థకు అతిప్రమాదకరమైన ఇంధనం సంక్షోభాన్ని దేశానికి పదరిలి 1973 నిష్క్రమిస్తున్నది.

1973 దేశానికి ఏ మాత్రం శుభ. వత్సరం కాదని ఆర్థిక పరిస్థితుల సర్వేవల్ల తేలుతున్నది.

వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా వుండడం వల్ల జాతీయాదాయం పెరుగుదల 0.4 శాతానికి తగ్గింది. తద్వారా తలసరి ఆదాయం పెరుగుదల కూడా తగ్గింది -యితే ధరల పెరుగుదల సవంబరినాటికి 24.1 శాతం వుంది. చిల్లర అమ్మకాలలో ధరలు 40 నుంచి 60 శాతం వరకు పెరిగినవి.

రాబోయే పంట బాగా వున్నదని అనుకున్నప్పటికి 1972-73 లో ఆహారధాన్యాల ఉత్పత్తి 9.5 శాతం తగ్గింది. ఇందువల్ల 61 లక్షల టన్నుల ఆహారధాన్యాలు దిగుమతిచేసుకొనవలసి వచ్చింది. దిగుమతి ఖర్చులు. పంపణీఖర్చులుకలసి ఏడువందల కోట్ల రూపాయలు.

అయితే, ఈ ఏడాది వర్షాలు బాగుండడం వల్ల భవిష్యత్తు కొంత ఆశాజనకంగావున్నది.

పారిశ్రామికోత్పత్తి సూచిక 199 పాయింట్లనుంచి 172.7 పాయింట్లకు తగ్గింది. 1973 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలలో పారిశ్రామికాభివృద్ధి 0.7 శాతం మాత్రమే.

ఎగుమతులు ఏప్రిల్, జూలైల మధ్య పది శాతం పెరిగినవి. ఇంకా పెరగవచ్చునని కూడా అశిస్తున్నారు. అయితే, ఆహార ధాన్యాలు, పారిశ్రామిక ముడి వస్తువులు, ఇంధనం, ఎరువులవంటి అంశాల దిగుమతి వ్యయభరితమైనది కనుక విదేశీమారక ద్రవ్యం నిల్వలు మరింత తగ్గే ప్రమాదం కానవస్తున్నది. అంతకుముందు సంవత్సరం కంటె పెరిగిన ఏడాది విదేశీమారక ద్రవ్యం నిల్వలు 8.7 శాతం తగ్గింది.

1973 లో ధరల పెరుగుదల మిక్కిలి హెచ్చుగా వున్నది ఆహారధాన్యాల ధరలు అంతకుముందు ఏడాది కంటె 22.7 శాతం పెరిగినవి. పప్పుదినుసులవంటి అంశాల ధరలు 40 శాతం పెరిగినవి. ధరల సూచిక 1972 సెప్టెంబర్, 1973 సెప్టెంబర్ మధ్య 19 శాతం పెరిగింది

ఇట్టి విపరీత పరిస్థితి ఫలితంగా దేశంలో పెక్కు చోట్ల కొట్లాటలు, నిరసన ప్రదర్శనలు జరిగినవి.

లోటు బడ్జెట్టులో ఆకస్మిక పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై దుష్పరిణామాలను కలిగించింది. 1970-71 లో 359 కోట్లు వున్న లోటు బడ్జెట్టు 1971-72 లో 710 కోట్లకు, 1972-73 లో 843 కోట్లకు పెరిగింది.

న్యూస్‌ప్రింట్ కొరతవల్ల వార్తాపత్రికలకు తీవ్రసంక్షోభం ఎర్పడింది.

1974 పెక్కు అంశాలలో ఆశావహంగా వుంటుందని భావిస్తున్నారు

ప్రస్తుత ఖరీఫ్ పంట 66.5 లక్షల టన్నులుండవచ్చునని అంచనా. డిసెంబర్‌నాటికి 17.7 లక్షల టన్నుల ధాన్యం సేకరణ జరిగింది.

ఈ ఏడాది విద్యుత్, వేడుకగ ఉత్పత్తి రికార్డుస్థాయి చేరవచ్చునని భావిస్తున్నారు. పత్తి, జనపనార, చక్కెర ఉత్పత్తి కూడా పెరగవచ్చునని భావిస్తున్నారు.

కొత్త సంవత్సరంలో అన్నిటికంటె విషమ సమస్య పెట్రోలో సంక్షోభం.

ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే సాహసోపేతమైన చర్యలు గైకొనకపోతే దేశ ప్రగతి దెబ్బతినే ప్రమాదం వున్నది.

క్రూడాయిల్ ధరల హెచ్చింపువల్ల విదేశీ మారకద్రవ్యం నిల్వలపై పెద్దభారం పడేటట్టు వున్నది.

ధరల పెరుగుదలవల్ల ఇండియా దిగుమతిచేసుకునే పెట్రోల్ ఖర్చు వేయి కోట్ల రూపాయలకు పెరగవచ్చు. ఒకవేళదిల్ మనం సంపాదించే విదేశీ ద్రవ్యం అంతా దీనికే సరిపోతుంది

ఈ పరిస్థితులలో దేశంలో పెట్రోల్ వినియోగం వీలైనంతవరకు తగ్గించవలసి వుంటుంది.

ఉత్తరబెంగాల్ ఆర్. టి. సి. బస్సు సోనాపూర్‌వద్ద ఒక లారీని ఢీకొన్న ఫలితంగా అందులో ప్రయాణిస్తున్న ఎడుగురు టూరిస్టు యాత్రికులు మరణించారు.

"కిరోసిన్ జాతీయకరణ అవివేకచర్య కాగలదు"

కొన్ని రాష్ట్రాల సూచనలపై భారత డీలర్ల సమాఖ్య వ్యాఖ్య

మద్రాసు, డిసెంబర్ 30— కిరోసిన్ బోకు, చిల్లర వ్యాపారాన్ని జాతీయంచేయాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనలను అఖిల భారత పెట్రోలియం డీలర్ల సమాఖ్య ఖండించింది.

సమాఖ్య జనరల్‌బాడీ నిన్న ఇక్కడి సమావేశమై, ఇటీవల్ల సమస్థాయిలో పరకు వంపిణీ జరగకుండా దెబ్బతీయగలదని, గ్రామాలలో కిరోసిన్ లభ్యం కాని పరిస్థితిని సృష్టించి పెడుతుందని జనరల్ బాడీ అభిప్రాయపడింది.

ఈ రంగంలో సహకార సంస్థలను అనుమతించవచ్చునని. అంతేకాని, ప్రయివేట్ పంపిణీ వ్యవస్థను తొలగించరాదని ఫెడరేషన్ తీర్మానించింది

పెట్రోల్ విక్రయంపై డీలర్ల కమిషన్ పెంచుతూ ప్రకటించగలమని నవంబర్ 22 న కేంద్ర మంత్రి హామీ ఇచ్చినప్పటికి డీలర్ల కమిషన్ పెంచుతూ ఇంతవరకు నిర్ణయంలేకపోవడం విచారకరమైన విషయమని తీర్మానం పేర్కొన్నది

హైదరాబాద్‌లో ఇండియన్ క్రిస్టియన్‌ల సదస్సు

హైదరాబాద్, డిసెంబరు 30— ఇండియన్ క్రిస్టియన్‌ల అఖిల భారత మండలి 42 వ వార్షిక సదస్సు ఈ నెల 29, 30 తేదీలలో ఇక్కడి మెథడిస్ట్ హైస్కూల్‌లో జరుగుతుంది.

మూడవసారి ఇక్కడి జరుగుతున్న ఈ సదస్సును రాష్ట్ర శాఖ నిర్వహిస్తుంది.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో తమ పార్టీ దాదాపు 50 స్థానాలకు పోటీ చేయగలదని ముస్లింలీగ్ అధ్యక్షుడు ఇబ్రహీం సులేమాన్ 29 వ తేదీన కొచ్చిన్‌లో చెప్పారు.

భుషావల్ పట్టణంలో 48 గంటల కర్ఫ్యూ

ఫెయిజ్‌పూర్‌లో జనసంఘం ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరపగా ఒకని మృతి

బొంబాయి, డిసెంబరు 29— ఉత్తర జలగాన్ జిల్లా ఫెయిజ్‌పూర్‌లో నేడు అల్లర్లకు దిగిన ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరపడంతో ఒక వ్యక్తి మరణించినట్టు నలుగురు గాయపడినట్టు తెలుస్తున్నది.

భుషావల్ పట్టణంలో 48 గంటలపాటు కర్ఫ్యూ విధించారు. ఫెయిజ్‌పూర్, జలగాన్‌లలో నేటినుంచి వారం రోజులవరకు అయిదుగురుగాని అంతకంటె ఎక్కువ మందిగాని సమావేశం కారాదని నిషేధాజ్ఞలు జారీచేశారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ వస్తూవుండగా కార్లపై ప్రదర్శకులు రాళ్ళు రువ్వినట్టుకూడా తెలుస్తున్నది.

మొత్తం ఎదివేల మంది పాల్గొన్న ప్రదర్శకులలో హెచ్చుమంది జనసంఘానికి చెందినవారు.

కేంద్ర మంత్రి శ్రీ చవాన్, మరి కొందరు మహారాష్ట్ర మంత్రులను ఆటంక పరచడానికి ఎదుర్కొనుటకు ప్రయత్నించారు.

గాయపడిన వారిలో ఇద్దరిని జలగాన్ ఆసుపత్రిలోను, ఇద్దరిని భూషావల్ సివిల్ ఆసుపత్రిలోను చేర్చారు.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా నినాదాలు చేస్తున్న ప్రదర్శకులు మంత్రుల కార్లపై రాళ్ళు విసిరారు

భిరోడాలో సందర్శకుల ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసేందుకు జలగాన్‌నుంచి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్ వెడుతూవుండగా కార్లపై రాళ్ళు విసిరిన జనసంఘం ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపినట్టు రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

రాళ్ళ విసిరివేతలో ప్రముఖులు లెవరూ గాయపడలేదు.

నలుగురు పోలీసు అధికారులు, 42 మంది పోలీసులు రాళ్ళ విసరి వేతలో గాయపడ్డారు.

భుషావల్‌వద్ద రైల్వే పోలీసుల కాల్పులలో ఇద్దరు గాయపడ్డారు.

జలగాన్‌కు 16 కిలోమీటర్ల దూరానగల భూషావల్‌వద్ద కొందరు ప్రదర్శకులు రైల్వే క్యాబిన్‌కు నిప్పు పెట్టడంతో రైల్వే రక్షక దళం కాల్పులు జరిపినట్టు మహారాష్ట్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ శరద్ పవార్ ప్రకటించారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 29— ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వైద్య పరీక్ష నిమిత్తం నేడు ఉస్మానియా ఆసుపత్రిలో చేరారు.

ఆయన మూడురోజులపాటు డాక్టర్ల పరిశీలనలో వుంటారు.

పశ్చిమ దేశాలతో సహకారం

పెట్రోల్ త్రవ్వకానికి రష్యా సంసిద్ధత

బెర్లిన్, డిసెంబరు 30— పైబీరియాలో వున్న ఆసార పెట్రోల్ సహజవాయువులను వెలికితీసే కార్యక్రమంలో "పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికపై పశ్చిమ పారిశ్రామిక దేశాలను అనుమతించడానికి, సహకరించడానికి సోవియెట్ యూనియన్ సిద్ధంగా వున్నదని డి. పి. ఎ. వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇట్టి సహకారంవల్ల సోవియెట్ యూనియన్‌కు సోషలిస్ట్ పునర్నిర్మాణకృషి హెచ్చింపడంలో సహాయకారి కాగలదని. అదనపు వనరులు, ఆర్థిక వనరులు సమకూరగలవని-దానితో సహకరించిన దేశాలకు పెట్రోల్ సహజ వాయువులు లభించగలవని సోవియెట్ యూనియన్ "టుడే" అన్న పత్రికలో వ్రాశారు.

సమీప భవిష్యత్తులో సోవియెట్ యూనియన్‌కు పెట్రోల్ కొరత వుండబోదని కూడా ఈ పత్రిక వ్రాసింది.

త్వరలో పారిశ్రామిక సంబంధాల శాసనం

పార్లమెంటులో ప్రవేశపెటనున్నట్టు శ్రీ రఘునాథరెడ్డి వెల్లడి

మథురై, డిసెంబరు 30— యాజమాన్యం, కార్మికులమధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి రూపొందించిన పారిశ్రామిక సంబంధాల శాసనాన్ని వచ్చే పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్టు కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఈ సమస్య కష్టమైనదైనప్పటికీ, ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకుల సహకారాన్ని కార్మికమంత్రుల వైఖరులను పరిగణనలోఖికి తీసుకున్నదని శ్రీ రెడ్డి చెప్పారు.

ఇక్కడ టి. వి. ఎస్. వర్కర్స్ యూనియన్‌కు మంత్రి ప్రారంభోత్సవంచేస్తూ, బిల్లు ఆమోదం పొందినప్పుడు, కార్మికులలోని అన్ని వర్గాలకు సంతృప్తికరమైన దన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కేంద్రం గ్రాట్యుటీ చట్టాన్ని సవరించే విషయం పరిశీలిస్తున్నట్లు శ్రీ రెడ్డి చెప్పారు. సవరణ అవసరమని గతంలో జరిగిన కార్మిక మంత్రుల సమావేశం అంగీకరించిందని ఆయన అన్నారు.

శ్రీ ఫరూక్ మంత్రివర్గం రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

